GHMC
GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
శనివారం 28-2-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# కొత్త పించన్లకు మోక్షమెప్పుడో....?

- చేయూత పథకం కింద పెంచుతామని మంత్రి హామీ
- అర్హుల జాబితాను సిద్ధం చేసిన యంత్రాంగం
- గత ఆగస్టు 1వ తేదీ నుంచే ఇస్తామని ప్రకటన
- ఆరు నెలలైనా ముందుకు సాగని ప్రక్రియ

2లో

రెండేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోంది. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగానే చేయూత పథకం కింద పింఛన్లను పెంచబోతున్నట్లు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆరు నెలల క్రితం ప్రకటించారు. ఈ మేరకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖలపై మంత్రి నిర్వహించిన సమీక్షలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కొత్త పింఛన్ల జారీకి అర్హుల జాబితాను సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులను మంత్రి ఆదేశించారు. అయితే ఆరు నెలల గడుస్తున్నా కొత్త పింఛన్లు మంజూరు కాకపోవడంతో ఎప్పుడెప్పుడు అందజేస్తారోనని లబ్ధిదారులు గంపెడాశతో ఎదురు చూస్తున్నారు.

# ఉపాధి సమస్యలు పరిష్కరించాలి

- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పనిని కాపాడుకుందాం
- కేంద్రం ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన విభిజి రాంజీ బిల్లును వెంటనే రద్దు చేయాలి.
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి నండ్ర ప్రసాద్ డిమాండ్.

3లో

# ఇందిరమ్మ రాజ్యమంటే ఇళ్లు కూల్చడమే నా...!

- భూదాన్ అక్రమార్కుల నిగ్గు తేల్చాలి ఇళ్లు కోల్పోయిన వారందరికీ న్యాయం చేయాలి
- కమ్యూనిస్టుల చరిత్ర యూట్యూబ్ వెబ్ పెయిడ్ బ్యాచ్ కి ఏం తెలుసు
- వామపక్షాల పోరాట ఫలితంగా నే ఖమ్మంలో కాలనీల ఏర్పాటు!
- నిర్వాసితులకు తక్షణ సహాయం కింద రూ లక్ష రూపాయలుప్రకటించాలి
- విలేకర్ల సమావేశంలో వామపక్షపార్టీల నేతలునున్నా నాగేశ్వరరావు,దండి సురేష్, ఆవునూరి మధు,గోకినేపల్లి వెంకటేశ్వర్లు

4లో

# సిఎంపీఎఫ్ గోదావరిఖని రీజినల్ కమిషనర్ హరి పచౌరి సేవలు అమోఘం

- ఘనంగా రీజనల్ కమిషనర్ హరి పచౌరి కి ఆత్మీయ పదవీ విరమణ సన్మానం



**మంచిర్యాల, (క్రైమ్ మిర్రర్):** సిఎంపీఎఫ్ గోదావరిఖని రీజినల్ కమిషనర్ హరి పచౌరి సేవలు అమోఘం మని వక్తలు కొనియాడారు . కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ( సిఎంపీఎఫ్) గోదావరిఖని ప్రాంతీయ కమిషనర్× గా దీర్ఘకాలం సేవలందించి ఈ నెలలో పదవీ విరమణ పొందుతున్న రీజినల్ కమిషనర్ హరి పచౌరికి సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (బీఎంఎస్) ఆధ్వర్యం లో ఘనంగా ఆత్మీయ పదవీ విరమణ వీడ్కోలు సభను శు క్రవారం నిర్వహించారు. గోదావరిఖని మార్కండేయ కాలనీలోని విశ్వ హిందూ పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో హరి పచౌరి దంపతులను బొకేలు ఇచ్చి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (బీఎంఎస్) ప్రతినిధులు ఎం. రమాకాంత్, పులి రాజారెడ్డి ల ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు సింగరేణి పెన్షనర్లు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రతినిధులు మాట్లాడుతూ, హరి పచౌరి తన పదవీకాలంలో వేలాది ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. ముఖ్యంగా పెన్షనర్లకు సంబంధించిన ప్రావిడెంట్ ఫండ్ సమస్యల పరిష్కారంలో ఆయన సేవలు ప్రశంసనీయమని అన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా హరి పచౌరి తన కుటుంబ సభ్యులతో కలిసి ఆరోగ్యంగా, ఆనందంగా దీర్ఘాయుష్షుతో జీవించాలని ఆకాంక్షిస్తూ సభికులు శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సింగరేణి పెన్షనర్లకు అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ చేస్తున్న సిఎంపీఎఫ్ గోదావరిఖని రీజినల్ కమిషనర్ హరి పచౌరి 1,మార్చి 1966 లో ఫకీర్‌పల్లి, ఈలాన్ జిల్లా (ప్రస్తుత అగ్రా జిల్లా) పుట్టారు . డబుల్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో ఇంగ్లీష్, హిందీ లో విద్యను అభ్యసించారు . తల్లి, తండరులు లేట్ చంద్రమా పాండే , రామ్ ప్రసాద్ పాండే లు, భార్య డా. అమితా పాచౌరి (పీహెచ్‌డీ కెమిస్ట్రీ), బలాఘాట్ పాలిటెక్నిక్ కాలేజీలో మాజీ అధ్యాపకురాలు కాగా ,పిల్లలు ఒక కుమార్తె (వివాహిత), ప్రస్తుతం అమెరికాలో నివాసం ఉంటున్నారు . సిఎంపీఎఫ్ సంస్థలో 12, డిసెంబర్ 1988 లో జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్ గా చేరి రిటైర్మెంట్ సమయంలో రీజినల్ కమిషనర్ గా ఉన్నత పదవి ని పొందారు .మొత్తం 37 సంవత్సరాలు సేవా కాలంలో సేవలందించారు. బిలాస్పూర్, నాగ్‌పూర్, జబల్‌పూర్, అసన్సోల్, ధన్‌బాద్, పాంచీ, హైదరాబాద్, గోదావరిఖని, కోటగూడెం, తాల్చేర్, సంబల్పూర్ ప్రాంతాల్లో తన ఉద్యోగాన్ని కొనసాగించారు .ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు భువనేశ్వర్లక్ష్మారెడ్డి (బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ బి.ఓ.టీ, సిఎంపీఎఫ్), గోవర్ధన్ (ఏసీ, సిఎంపీఎఫ్), పులి రాజారెడ్డి, ఎం. రమాకాంత్, రవీందర్ రావు, పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అండ్ ప్రధాన కార్యదర్శి, ఎస్-సీఎంకేఎస్ అధ్యక్షుడు అండ్ ప్రధాన కార్యదర్శి యాదగిరి సత్తయ్య, శరంగపాణి, కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, శ్రీధర్ రెడ్డి, బీఎంఎస్ నాయకులు సహా దాదాపు 150 మంది ప్రతినిధులు, సిఎంపీఎఫ్ సిబ్బంది హాజరయ్యారు.

# కొత్త పింఛన్లకు మోక్షమెప్పుడో...?

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత వివిధ రకాల పథకాల కోసం స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగానే పింఛన్‌దారుల నివేదికను అధికారులు ప్రభుత్వానికి అందజేశారు. ఆయా దరఖాస్తులతోపాటు బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న పింఛన్ లిస్టు కూడా పరిగణలోనికి తీసుకోవడం ద్వారా అర్హుల జాబితా తయారు చేయాలనే ఆదేశాలు వెలువడ్డాయి. రాష్ట్రంలో ప్రస్తుతం చేనేత, పైలేరియా రోగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, ఎయిడ్స్ రోగులు, గీత కార్మికులు, బీడీ కార్మికులకు రాష్ట్రంలో పింఛన్లు అందజేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆసరా పథకం కింద 2,016 రూపాయలు, దివ్యాంగులకు 3,016 రూపాయలు ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేయూత పథకం ద్వారా దివ్యాంగులకు ఆరు వేల రూపాయలు, ఇతరులకు నాలుగు వేల రూపాయలు అందజేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. మంత్రి ఆదేశాలతో చేయూత పథకం కింద వివిధ వర్గాలకు చెందిన లబ్ధిదారుల అర్హత జాబితాకు తుది మెరుగులు దిద్దిన అధికారులు దాన్ని ప్రభుత్వానికి అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా వివిధ సంక్షేమ పథకాల కోసం అర్హులైన పేద ప్రజల నుంచి దరఖాస్తులు ఆహ్వానించిన విషయం తెలిసిందే. ప్రభుత్వం ఏర్పడ్డ తొలి రోజుల్లోనే ప్రజాపాలన కార్యక్రమం ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించింది. చేయూత పథకం అమలుకు ప్రభుత్వం సన్నాహాలు చేయడంతో ఆయా విభాగాలకు చెందిన దరఖాస్తుల పరిశీలన కూడా పూర్తయి తుది జాబితా ప్రభుత్వం వద్ద సిద్ధంగా ఉంది. ఆ జాబితా ఆధారంగా కొత్త పింఛన్లు లబ్ధిదారులకు అందజేయాల్సి ఉంది. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా వివిధ పథకాలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా మొత్తం 10లక్షల 84వేల 479 దరఖాస్తులను అధికారులు ఆమోదించారు. దరఖాస్తుల్లో చేయూత పథకంలో భాగంగా కొత్త పింఛన్లు మంజూరు చేసేందుకు అంగవైకల్యం కింద మొత్తం 6,591 దరఖాస్తులను అధికారులు ఆమోదించారు. అలాగే ఇతర విభాగాలకు చెందిన పింఛన్ల కోసం 50,467 దరఖాస్తులు అర్హత సాధించాయి. చేయూత పథకంలో భాగంగా అంగవైకల్యం కింద జిల్లాలోని అర్హులకు పింఛన్లు అందజేసేందుకు నెలకు 3 కోట్ల 95 లక్షల 46 వేల రూపాయలు అవసరం కాగా ఇతర విభాగాల వారికి పింఛన్లు మంజూరు చేసేందుకు నెలకు 20 కోట్ల 18 లక్షల 68 వేల రూపాయలు అవసరం అవుతాయి. అలాగే ఇతర పథకాలకు సంబంధించి 10 లక్షల 27వేల 421 మందికి లబ్ధి చేకూర్చాల్సి ఉంది. ఇందులో గృహిణులకు రూ. 2,500 పథకం కింద 2,10,614 దరఖాస్తులు ఫైనల్ కాగా, వంటగ్యాస్ కింద 2,13,023, రైతులకు రూ. 15,000 పథకం కింద 93,632, కౌలు రైతులకు రూ. 15,000 పథకం కింద 10,596, రూ. 12,000 పథకం కింద 1,06,365, 323 చదరపు గజాల ఇంటి స్థలం పథకం కింద 323, ఉద్యమకారులకు ఇంటి స్థలం పథకం కింద 2,534, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం కింద 2,534 దరఖాస్తులు అర్హత పొందాయి.



# సర్పంచ్ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ

**పెంచికల్పేట్ (క్రైమ్ మిర్రర్):** పెంచికల్ పేట్ మండలంలోని దరోగపల్లి గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కారోబార్ మరియు కామాటి లకు గౌరవ వేతనం చెల్లించిన దరోగపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొట్టుపెల్లి కృష్ణవేణి-హరీష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో వీరి పాత్రను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రజలు మరియు నాయకులు పాల్గొన్నారు.

# పేదల గృహ కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం : గురునులే నారాయణ



**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి :** వాంకిడి మండలం సోనాపూర్ గ్రామంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉప్పుల కృష్ణ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహ ప్రవేశ మహోత్సవం మరియు సత్యనారాయణ స్వామి వ్రత శుభకార్యము ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గురునులే నారాయణ ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను మరింత వైభవంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా గురునులే నారాయణ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు అమలు చేసిన గృహ నిర్మాణ పథకాల ద్వారా సామాన్య ప్రజలకు విశేష ప్రయోజనం చేకూరిందని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేర్చడం కాంగ్రెస్ పార్టీ సంకల్పమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల సంక్షేమానికి ప్రతీకగా నిలిచిందన్నారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన ఉప్పుల కృష్ణ కుటుంబ సభ్యులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, వారి ఇల్లు సుఖశాంతులతో, ఐశ్వర్యాలతో నిండాలని ఆకాంక్షించారు. గ్రామస్తుల సమక్షంలో ఆధ్యాత్మిక వాతావరణంలో సాంప్రదాయబద్ధంగా జరిగిన ఈ కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు గురునులే మెంగజి, మాజీ సింగిల్ విండో చైర్మన్ మండోకర్ దాదాజీ, బంబారా సర్పంచ్ బెండరే కృష్ణాజీ, పందీర్ల గుండయ్యా, మండోకర్ మల్లయ్య, సామల రమేష్, సెల్వట్ కార్ పెట్టు, డికొండ మహేష్, శీను, తిరుపతి, పాషా మహిబూబ్ షేక్ తదితర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# నూతన సర్పంచులకు శిక్షణ కార్యక్రమం నిర్వహణ

**పెంచికలపేట (క్రైమ్ మిర్రర్):** ఎంచికల్పేట్ మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులకు కాఘజనగర్ మైనారిటీ భవనములో ఈ నెల 22-02-26 నుండి 27-02-26 వరకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నూతన సర్పంచులు పాల్గొన్నారు. శిక్షణలో భాగంగా గ్రామ పంచాయతీ పరిపాలన, గ్రామాభివృద్ధి పనుల అమలు, నిధుల వినియోగం, ప్రభుత్వ పథకాల నిర్వహణ, ప్రజల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై అధికారులచే సమగ్ర అవగాహన కల్పించారు. గ్రామ స్థాయిలో పారదర్శక పరిపాలనతో పాటు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు.

# ఉపాధి సమస్యలు పరిష్కరించాలి

- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పనిని కాపాడుకుందాం
- కేంద్రం ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన విభిజి రాంజీ బిల్లును వెంటనే రద్దు చేయాలి.
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి నంద్ర ప్రసాద్ డిమాండ్.

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో ):** ఉపాధి సమస్యలు వెంటనే పరిష్కరించాలని గతంలో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని కొనసాగించాలని కొత్తగా బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన విబిజి రాంజీ బిల్లును వెంటనే రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి నంద్ర ప్రసాద్ అన్నారు ఖమ్మం రూరల్ మండల కమిటీ సమావేశము వరంగల్ క్రాస్ రోడ్ కామ్రేడ్ తమ్మినేని సుబ్బయ్య భవనంలో కారుమంచి గురువయ్య అధ్యక్షత జరిగిన సమావేశంలో ప్రసాద్ మాట్లాడుతూ కమ్యూనిస్టులు మద్దతు మేరకు వచ్చిన పథకమే పేద ప్రజల కోసం వ్యవసాయ కూలీల కోసం తెచ్చిన చట్టం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఈ పథకాన్ని పూర్తిగా ఎత్తివేసే పనిలో బిజెపి కేంద్ర ప్రభుత్వం కొత్తగా విబిజి రాంజీ విల్లులు తీసుకొచ్చి ఇప్పటికే పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఉపాధి పనిని పూర్తిగా తీసివేశారని దేశంలో అన్ని రాష్ట్రాల్లో కూడా ఈ పథకాన్ని ఎత్తివేసే కార్యక్రమం బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తుంది అని రెండుసార్ల ఫోటో పద్ధతిని పెట్టి ఉపాధి కూలీలు పనికిరాకుండా చేసే కుట్ర చేస్తున్నారని దానిని తక్షణం ఆపివేయాలని గతంలో ఉన్న ఉపాధి పథకాన్ని కొనసాగించాలని రాష్ట్రంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల లో భాగంగా వ్యవసాయ




కూలీలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని అర్హులైన వారికి ఇంటి స్థలం ఇస్తామని వ్యవసాయ కూలీలు చేసే మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు ఇస్తామని ఉపాధి కూలీలకు సంవత్సరానికి 12,500 ఇస్తామని ఎన్నో వాగ్దానాలు ఇచ్చి ఈరోజు ఏ ఒక్క వాగ్దానం కూడా అమలు చేయలేదని తక్షణం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ను డిమాండ్ చేశారు సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు సుదర్శన్ రెడ్డి సంఘం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు సంఘం పాలేరు డివిజన్ కమిటీ సభ్యులు మునిగంటి యాదగిరి మండల కమిటీ సభ్యులు గుంటి వెంకన్న గుద్దటి నాగయ్య అవిరేని గురవయ్య కట్టకాల రాములు పగిడిపల్లి ఉపేందర్ పాల్గొన్నారు

# కుల దురహంకార దాడులను ఖండించండి

- ఘటనకు బాద్యులైన నింధితులను ఖఠినంగా శిక్షించాలి
- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 27:** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మేర మల్లన్న జాతరలో కులవివక్షత కారణంగా రజక కులస్థులపై జరిగిన దాడిని ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు ఖండించాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం అన్నారు. శుక్రవారం రోజున ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో సిపిఎం పార్టీ ఆఫీసులో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి దశబ్దాలు గడచిన దేశంలో ఇంకా ఎక్కువ తక్కువ కులాలంటూ వివక్ష కొనసాగడం దారుణమని, నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మేర గ్రామంలో మల్లన్నగుడిలోకి టికెట్ లేకుండా ప్రవేశించారనే కారణంతో చాకలి కులస్థులపై కులదురహంకారులు దాడిచేసి రెండు నెలల పసిపాప ప్రాణాలు కోల్పోవడానికి కారణమైన నిందుతులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దళితులు, బీసీలు, వెనుకబడిన వర్గాలపై జరుగుతున్న దాడులు ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనమని విమర్శించ్చారు.రాష్ట్ర వ్యాప్తంగా ఈ



ఘటనను అన్నివర్గాలు ఖండిస్తున్నప్పటికి ప్రభుత్వం స్పందించక పోవడం విచారకరమని అన్నారు. ఘటనకు బాద్యులైన వారిని వెంటనే అరెస్టు చేసి, బాధిత కుటుంబానికి తక్షణమే న్యాయం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య,కొత్తూరు నవీను, కూరెల్ల నాగయ్య,నార్కెట్పల్లి మల్లయ్య, నరేష్, హనుమాన్, దీపక్, సుమన్, అనిల్, బిసాల్, రాజబాబు, సునీత ,పొన్నం అందాలు ,వనం బక్కమ్మ, సోనం సునీత, హార్థిక్, తదితరులు పాల్గొన్నారు.

# మౌనిక2నెలల కూతురు ప్రాణాలు బలిగొన్న అగ్రకుల వ్యక్తులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలి

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 27:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఏం)మండలం పల్లెపహాడ్ గ్రామంలో నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మర గ్రామం మల్లన్న జాతరలో రజక కులానికి చెందిన మౌనిక 2 నెలల కూతురుని ప్రాణాలను బలిగున్న అగ్రకుల వ్యక్తులు తక్షణమే చట్టపరంగా కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలిని కోరుతూ రాత్రి పల్లెపహాడ్ చౌరస్తా దగ్గర యువకులు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. గజ్జెల్లి మహేష్ మాట్లాడుతూ బీసీ దళిత బలహీన వర్గాలపైన విపరీతంగా దాడులు దౌర్జన్యాలు పెరగడానికి కారణం.ఈ సంఘటన పరాకాష్ట రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పసిపాప ప్రాణాలు బలిగున్న దుర్మార్గులపై కఠిన చర్యలు చేపట్టే విధంగా పోలీస్ శాఖకు ఆదేశించాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రేహాన్ను ఫౌండేషన్ చైర్మన్ కొత్తపల్లి గోవర్ధన్, మాజీ వార్డ్ మెంబెర్ గజ్జెల్లి పర్శరాములు, పోకల ఉపేందర్,చెన్నూరు రాజు, బోడపాట్ల సురేందర్ రెడ్డి, గజ్జెల్లి యాదగిరి, సుంకరి నవీన్, కాలే సురేష్, కొత్తపెల్లి సాయి, అల్లం చెట్టి తేజ, గజ్జెల్లి కుమార్, అల్లం చెట్టి కిష్టయ్య ఆకుల సత్తయ్య, ఆకుల పరమేష్, జంపాల మచ్చగిరి,తదితరులు పాల్గొన్నారు.







# నాయకన్ గూడెంలో పీవీ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో ):** కుసుమంచిమండల పరిధిలోని నాయకన్ గూడెంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గొల్లపూడి వీరన్న నూతనంగా నిర్మించిన 'పీవీ (పవన్)ఫంక్షన్ హాల్'ను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ప్రత్యేక పూజల అనంతరం రిబ్బన్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వసతులు ఉండటం సామాజిక కార్యక్రమాలకు దోహదపడుతుందని అన్నారు. వివాహాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించేందుకు ఈ ఫంక్షన్ హాల్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీగ్రామ అధ్యక్షుడు గొల్లపూడి వీరన్న, సూర్య కళ దంపతులు, వారి కుటుంబ సభ్యులు ఎంపీని సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంచరి సైదమ్మ కొండల్, ఉపసర్పంచ్ భీష్మాచారి, మండల నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి, కొమురెల్లి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంచర్ల సుధీర్ రెడ్డి, నాయకులు కంచర్ల వీరారెడ్డి, కంచర్ల పవన్ రెడ్డి, మైనారిటీ నాయకులు ఎండి. జహంగీర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బలమయిన పౌష్టికాహారం తీసుకోవాలి : సర్పంచ్ రమాదేవి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని 2,3,4 అంగన్వాడి కేంద్రాల్లో పోషణ అభియాన్ లో భాగంగా సుపోషణ దివస్ కార్యక్రమం నిర్వహించారు .ముఖ్య అతిథిగా సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ పాల్గొని మాట్లాడారు..అంగన్వాడి కేంద్రాల్లో బలమయిన పౌష్టికాహారం అందించాలని సూచించారు..బాలింతలు, చిన్నారులు, తల్లితండ్రులు పలు జాగ్రత్తలు తీసుకొని మంచి బలమయిన ఆహారం తీసుకోవాలన్నారు..అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, పద్మ, ఆశ వర్కర్ కవిత,బాలింతలు,విద్యార్థుల తల్లితండ్రులు ఉన్నారు.






## మై భారత్ జిల్లాస్థాయి క్రీడ ఉత్సవాలు

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 27:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో మై భారత్ క్రీడోత్సవాలు నిర్వహించడం జరిగింది.ఈ మై భారత్ క్రీడోత్సలకు ముఖ్యఅతిథిగా మై భారత్ జిల్లా కన్వీనర్ దయ్యాల కుమారస్వామి పాల్గొని క్రీడలను ప్రారంభించారు.వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఈ క్రీడలు నిర్వహించడం జరుగుతుంది.మోడీ ముఖ్య ఉద్దేశం దాగున్న నైపుణ్యతనే మట్టిలో మాణిక్యాలను బయటకు తీయాలని సంకల్పంతో పల్లెల స్థాయిలో ఈ క్రీడలను నిర్వహించడం కంకణ బద్ధులయ్యారు.పేద క్రీడాకారులని జాతీయస్థాయిలో నిల్పాలని సంకల్పంతో యువతను ప్రోత్సహిస్తూ అనేక స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలు నిర్వహిస్తూ నేటి యువత ఫోన్లు టీవీలకే పరిమితమైతున్నారని ఉద్దేశంతో శుక్రవారం రోజు దేశవ్యాప్తంగా అనేక చట్టాలు తీసుకొస్తూ యువతను ఎంకరేజ్ చేస్తూ ఈ క్రీడలను ఏర్పాటు చేయడం క్రీడాకారులు అందరు కూడా సద్వినియోగం చేసుకోగలరు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కాటూరి అచ్చయ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, క్రీడల నిర్వాహకులు కొలెపాక అంబేద్కర్, పీటీలు, ప్రధానోపాధ్యాయులు, యువజన సంఘాల నాయకులు,యువ క్రీడాకారులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన యాదాద్రి భువనగిరి జిల్లా కొత్త కలెక్టర్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం)ఫిబ్రవరి 27:** యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన అనురాగ్ జయంతి శుక్రవారం ఉదయం రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి వెంకట్ రెడ్డి కొత్త కలెక్టర్ కి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా సమగ్ర అభివృద్ధికి నిరంతరము కృషి చేయాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రిని కలిసిన సందర్భంగా కలెక్టరుకు మంత్రి సూచించారు.



# ఇందిరమ్మ రాజ్యమంటే ఇళ్లు కూల్చడమే నా...!

- భూదాన్ అక్రమార్కుల నిగ్గు తేల్చాలి ఇళ్లు కోల్పోయిన వారందరికీ న్యాయం చేయాలి
- కమ్యూనిస్టుల చరిత్ర యూట్యూబ్ వెబ్ పెయిడ్ బ్యాచ్ కి ఏం తెలుసు
- వామపక్షాల పోరాట ఫలితంగా నే ఖమ్మం లో కాలనీ ల ఏర్పాటు!
- నిర్వాసితులకు తక్షణ సహాయం కింద రూ లక్ష రూపాయలుప్రకటించాలి
- విలేకర్ల సమావేశంలో వామపక్షపార్టీల నేతలునున్నా నాగేశ్వరరావు,దండి సురేష్, ఆవునూరి మధు,గోకినేపల్లి వెంకటేశ్వర్లు

**ఖమ్మం(ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఇందిరమ్మ రాజ్యం అంటే కూలీ పనులు చేసుకుంటూ గూడు ఏర్పరుచుకున్న నిరుపేదల ఇళ్లను కూల్చి వారిని మెడ పట్టి గెంటి టివేయడమే ఇందిరమ్మ రాజ్యమా అని పలువురు వామపక్ష నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు..ఇళ్ళ కూల్చి వేత సందర్భంగా ఎటువంటి నోటిసులు లేకుండా వారి సామాన్లు కూడా తీసుకోనివ్వకుండా 2వేల మంది పోలీసులను,వందలాది మంది అధికారులను ఏర్పాటు చేసి తెల్లవారు జామునుంచే కూల్చి వేయడం గాజ్రాయిల్ పై ఇజ్రాయిల్ చేసిన దమన కాండను గుర్తు చేసిందన్నారు.ఖమ్మం నగరంలోని సిపిఐ ఎం ఖమ్మం జిల్లా కార్యాలయం సుందరయ్య భవన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు .ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని వెలుగుమట్ల ప్రాంతంలో గల భూదాన్ భూముల్లో గత 10 సంవత్సరాల క్రితం నుంచి నిరు పేదలు పట్టాలు పొంది 600మంది నివసిస్తు న్నారని తెలిపారు.వారి అందరి ఇళ్లు కూల్చి వేయడం వల్ల వారు రోడ్డున పడ్డారని,విద్యార్థులు ప్రస్తుతం జరుగుతున్న పరీక్షలను కూడా రాయ లేదన్నారు.2014నుంచి బడా బాబుల భూములను క్రమ బద్ధీకరణ చేస్తున్న ప్రభుత్వం పేదల ఇళ్లను ఎందుకు క్రమ బద్దీ కరించడం లేదని ధ్వజమెత్తారు. ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఆక్రమణలు చోటు చేసుకున్నాయనే అక్కడ వున్న నిరుపేదల ఇళ్లను కూల్చివేశామని చెప్పుకుంటున్న ప్రభుత్వం వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు.మొత్తం 62 ఎకరాలలోని 32 ఎకరాలలో ఇళ్ళ ను కూల్చి 250 కోట్ల ఆస్తిని స్వాదీనం చేసుకొన్నామని గొప్పలు చెప్పుకుంటున్న వారు మిగతా స్థలం ఏమైనదో నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.నిరు పేదలు ఆక్రమణ దారులు కాదని,కూలీ పనులు చేసుకుని అప్పులు తెచ్చుకొని ఇళ్లు నిర్మించుకునే వారన్నారు.అటువంటి వారి ఇళ్లను కూల్చివేసి ప్రభుత్వ ఆస్తిని కాపాడమని అధికారులు చెప్పడం సిగ్గు చేటన్నారు.జిల్లా కలెక్టర్ ప్రజల అధికారా లేక రియల్ ఎస్టేట్ వ్యాపార అని ప్రశ్నించారు. ఆయన సంఘటన పై చెప్పిన వివరాల ను పరిశీలిస్తే ఆ భూమి నీ ప్రభుత్వం బడా బాబులకు కట్టబెట్టే యోచనలో ఉన్నట్లు అనుమానాలు తలెత్తుతున్నాయని ఆరోపించారు.జిల్లా యంత్రాంగం నిస్పక్ష పాతంగా వ్యవహరించి నిర్వాసితులకు న్యాయం చేయాలని ,ప్రభుత్వ నిర్వాహకం వల్ల నిర్వాసితులు సర్వస్వం కోల్పోయి తినడానికి తిండి కూడా దొరకక అల్లాడుతున్నారని,వారికి తక్షణ సాయం గా లక్షరూపాయలు అందించాలని, ఇళ్లు కోల్పోయిన ప్రతీ ఒక్కరికీ అదే స్థలంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.




### కమ్యూనిస్టుల చరిత్ర పిల్లకాకులకు ఎం తెలుసు

తెలంగాణ సాయుధ పోరాటం లాంటి,ముదిగొండ భూపోరాటం వంటి మహోత్తర పోరాటాల ద్వారా పేదలకు ఇళ్లు, స్థలాలు,భూములు సాధించినటువంటి కమ్యూనిస్టు పార్టీల చరిత్ర యూ ట్యూబ్ వెబ్ పెయిడ్ బ్యాచ్ కు ఏం తెలుస్తుందని వామ పక్షనేతలు మండి పడ్డారు.వామ పక్షాల పోరాటాలు లేకుండా వాళ్ళ మరణించకుండా,దెబ్బలు తినకుండా నిర్బందింప పడకుండా ఖమ్మం నగరంలో నీ పేదలు నివసించే రామనగుట్ట, దానవాయిగూడెం, రామన్నపేట,అగ్రహారం,దంస లాపురం, వై ఎస్ ఆర్ కాలనీ వంటి కాలనీలు ఏర్పడ లేదని తెలిపారు.ఇందిరమ్మ పథకం కూడా తమ పోరాటాల వల్లనే వచ్చిందన్నారు.అటువంటి వామపక్ష పార్టీలపై యూట్యూబ్ వెబ్ ఛానల్ ఎల్లో జర్నలిస్టులు కొంత మంది కారుకూతలు తమ మాధ్యమాల ద్వారా ప్రచారం చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.చరిత్ర తెలియక పోతే తెలుసుకొని ప్రచారం చేయాలని,అంతేకాని ప్యాకేజీ లు తీసుకొని జర్నలిజం విలువలు దిగజార్చ వద్దన్నారు.లేనియెడల ప్రజలే తగిన గుణపాఠం జేబుతారన్నారు.

### ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా

పేదప్రజల ఇళ్లు నిర్మించి ఇస్తాం..మాది ఇందిరమ్మ రాజ్యం అంటూ ప్రభాల్గాలు పలికే జిల్లా మంత్రులు సంఘటన పై ఎందుకు మౌనంగా ఉన్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.మంత్రులు నిర్వాసితుల పక్షాన నిలిచి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అప్పటి వరకు వారు ఎన్ని అడ్డంకులు సృష్టించినా,ఎటువంటి చర్యలు తీసుకున్నా నిర్వాసితులకు తాము అండగా ఉంటామని స్పష్టం చేశారు.ఈ విలేకర్ల సమావేశంలో ఆయా పార్టీల రాష్ట్ర,జిల్లా,నగర నాయకులు వై.విక్రం,మేకల శ్రీనివాస్,ఆవుల అశోక్ ,పాముల మోహన్, రాజు,జి.మస్తాన్ శంకర్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కిష్టంపేట గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో అంగన్వాడీ కేంద్ర భవన భూమి పూజ..!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):**కిష్టంపేట గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేతుల మీదుగా కిష్టంపేట 1 అంగన్వాడీ కేంద్రం భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ మమత , ఎంపీడీవో చిరంజీవి, ఎంపీ ఓ సుష్మ , ఏఈ ప్రసాద్ ,కిష్టంపేట గ్రామ సర్పంచ్ ఆకుల అంజి గౌడ్, ఉప సర్పంచ్ జాన్ పాషా, వార్డు మెంబర్స్, గ్రామ సెక్రెటరీ గారు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధా,అంగన్వాడీ టీచర్స్ అన్నపూర్ణ ,యూసఫ్ బేగం, గ్రామ పెద్దలు గ్రామస్తులందరూ పాల్గొనడం జరిగింది.





## ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకి ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని మల్కాజ్గిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మల్కాజ్గిరి ప్రాంతానికి చెందిన నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ని కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో నాయి బ్రాహ్మణ దుకాణాలకు ఉచిత కరెంటు అందించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జీరో బిల్ కాకుండా నెల నెల కరెంటు బిల్లు చెల్లించాలని ఇబ్బంది పెడుతున్నారని ఎమ్మెల్యేకు తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న దుకాణాలకు కచ్చితంగా నెలవారి బిల్ కట్టాలని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి సమస్యల పై ప్రభుత్వ అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పోచన్న, కార్యదర్శి బాబు, ప్రవీణ్, నవీన్, హరీష్, కిరణ్, మహేష్, కృష్ణ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు వెంకన్న,జనార్దన్, కోటేశ్వర, నవీన్, రాజకుమార్ పాల్గొన్నారు.

## జీ తెలుగు న్యూస్ 2026 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు , ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్తూ సమస్యల పరిష్కారంలో తన వంతు పాత్ర పోషిస్తూ జీ తెలుగు న్యూస్ సేవలు అభినందనీయమని, జీ తెలుగు న్యూస్ భవిష్యత్తులో మరింత ముందుకు సాగాలని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం నేరేడ్మెట్ లోని ఆయన కార్యాలయంలో జీ తెలుగు న్యూస్ 2026 క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముత్తయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కరించడంలో పత్రికల పాత్ర కీలకమని గుర్తు చేశారు. ప్రజలకు అధికారులకు పత్రికలు వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో తమ వంతు పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు బద్దుల మురళీకృష్ణ యాదవ్, రాకేష్ నీమ్కర్, జీ తెలుగు న్యూస్ రిపోర్టర్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# సరికొత్త ఆలోచనలు భవిష్యత్తుకు పునాదులు

**మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** కడ్తాల్ గ్రామంలోని ప్రగతి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన "విజ్ఞాన మేళా 2026" చూడముచ్చటగా ఉందని మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక నేతలతో కలిసి ఆయన విజ్ఞాన మేళ ను సందర్శించారు. ఆధునిక సాంకేతికతతో రూపొందించిన వినూత్న సైన్స్ నమూనాలు విద్యార్థుల యొక్క విజ్ఞానాన్ని కనబరుస్తున్నాయని అన్నారు. చిన్నారుల సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం ప్రతి స్టాల్‌లో స్పష్టంగా కనిపించిందని, విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్టుల్లో సౌరశక్తితో నడిచే నీటిపారుదల యంత్రం, ఆటోమేటిక్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్, స్మార్ట్ సిటీ నమూనా, వర్షపు నీటి సంరక్షణ విధానం, ప్లాస్టిక్ రీసైక్లింగ్ విధానాల మాదిరి వినూత్న ఆవిష్కరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని అన్నారు.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రూపొందించిన ఈ నమూనాలు గ్రామీణాభివృద్ధికి ఉపయోగపడే విధంగా వినియోగించాలని విద్యార్థులను కోరారు. పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని అన్నారు.



ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థుల కృషి స్పష్టంగా కనిపిస్తుందని వారిని అభినందించారు. విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో వీరు శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. మొత్తం మీద కడ్తాల్ గ్రామంలో నిర్వహించిన విజ్ఞాన మేళా2026 విద్యా రంగంలో ఒక కొత్త ఉత్సాహాన్ని నింపిందని, తను చదువుకున్న పాఠశాలలో విజ్ఞాన మేళాను సందర్శించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ సువర్ణగోవర్ధన్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, గంపా శ్రీనివాస్ గుప్తా,సిద్దిగారి వెంకటేష్, కంబాల అంజి,ముస్లి మహేష్, సురేష్,శ్రీను,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన చంద్రశేఖర్ అజాద్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

**బొడ్డు మధు డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి**

**ఖమ్మం (ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మం సుందరయ్య భవనం లో డివైఎఫ్ఐ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో, చంద్రశేఖర్ అజాద్ 95 వ వర్ధంతి సందర్భంగా చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటానికి పూల మాల వేసిన డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, బొడ్డు మధు అనంతరం ఖమ్మం డివిజన్ నాయకులు, ధనాలకోట రవి కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బొడ్డు మధు మాట్లాడుతూ చంద్రశేఖర్ సీతారాం తివారీ (చంద్రశేఖర్ ఆజాద్) 1906 జూలై 23 న బాదర్కా ఉన్నాఒ జిల్లా ఉత్తరప్రదేశ్ లో జన్మించారు. ఈయన భారతీయ ఉద్యమకారుడు, స్వాతంత్ర్య సమర యోధుడు చంద్రశేఖర్ అజాద్. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, పండిత్ రామ్ ప్రసాద్ బిస్మిల్, ఠాకూర్ రోషన్ సింగ్, ప్రేమ్ కిషన్ ఖన్నా, అష్ఫాకుల్లా ఖాన్ ల సహచరుడు దేశం గర్వించదగ్గ ఉద్యమకారుల్లో ఒకడిగా చంద్రశేఖర్ అజాద్ ,షహీద్ భగత్ సింగ్ కు ముఖ్య అనుచరుడిగా, హిందూస్తాన్ సోషలిస్టు రిపబ్లికన్ అసోసియేషన్ నిర్మాతగా, శత్రువు చేత చిక్కక తనను తాను ఆత్మాహుతి చేసుకున్న అమరవీరునిగా భారత ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడైన కామ్రేడ్.చంద్రశేఖర్ అజాద్ ను మరొకమారు గుర్తుచేసుకొని అతను ఆశయాల సాధనలో భాగమవుదాం. అని అయన కొనియాడారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ ఖమ్మం డివిజన్ కార్యదర్శి, రావులపాటి నాగరాజు, మాట్లాడుతూ, భారత జాతీయోద్యమ చరిత్రలోని, విప్లవ పోరాటయోధుడు, 24 ఏళ్ళ వయసులోనే చంద్రశేఖర్ అజాద్ ప్రాణత్యాగం ఎంతో త్యాగపూరితమైంది. అయన బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన కూడా, కులాలకు మతాలకు వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వాళ్ళ చేతుల్లో నలిగిపోతున్న





భారతదేశాన్ని చూసి, సహించలేక బ్రిటిష్ వాళ్లపై వ్యతిరేకంగా పోరాడి శత్రువు చేత చిక్కక తనను తాను ఆత్మాహుతి చేసుకోని అమరుడైన చంద్రశేఖర్ అజాద్ కు విప్లవవందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ డివిజన్ నాయకులు, కే.రాజేష్, వేణు, నరేష్, వర్షిత్, వి.గోపి, రాకేష్, నవీన్, వెంకటేష్, వెంకటరమణ, పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోల్నేపల్లి(మధిర)పెద్దబావిగూడంలో ఇటీవల మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా మంజూరు అయిన 15 లక్షల రూపాయల నిధులతో నిర్మించాలని తలపెట్టిన సీసీ రోడ్డు కు స్థానిక సర్పంచ్ చిన్నంశెట్టి రాణి మధులు శుక్రవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గూడూరు శివశాంత్ రెడ్డి,మంగళరం వెంకట్ రెడ్డి,వెల్దండ కృష్ణరెడ్డి,గూడూరు బల్వంత్ రెడ్డి,వడిచర్ల మల్లేశం,సుధాకర్ రెడ్డి,స్వామీ,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## వేములకొండ అంగన్వాడి 2 సెంటర్లో అక్షరాభ్యాసం ఈసీసీ డే కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలోని అంగన్వాడి 02 సెంటర్లో అక్షరాభ్యాసం ఈసీసీ డే కార్యక్రమం అంగన్వాడి టీచర్ బొద్రబోయిన శారద ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ ఎరుపుల వెంకటేశం ఉపసర్పంచ్ అంబటి సాయికుమార్ హాజరైనారు.ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ బాలమణి మాట్లాడుతూ చిన్నారులను సంప్రదాయ పద్ధతిలో అక్షరాభ్యాసం నిర్వహించాలని పోషకాహారంపై అవగాహన కల్పిస్తూ తల్లి శిశు ఆరోగ్య పరిరక్షణపై సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్లు గర్భిణీ స్త్రీలు బాలింతలు తల్లులు పిల్లలు ఆశ వర్కర్లు అంగన్వాడి ఆయా తదితరులు పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న గణేష్ ముదిరాజ్...



**మియాపూర్ క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల మియాపూర్ డివిజన్, పిఎ నగర్ లోని తిరుపతి ఇంట్లో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ పాల్గొన్నారు. రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ఈ పవిత్ర కళ్యాణోత్సవం ఎంతో భక్తి, శ్రద్ధలతో, వైభవంగా నిర్వహించగా. ఈ దివ్య వేడుకలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. రేణుక మాత కటాక్షం ఎల్లప్పుడూ మన అందరిపై ఉండాలని, గ్రామంలో శాంతి, సుఖసంతోషాలు నెలకొనాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## గీత కార్మికుడు సుర్వి శంకరయ్య మరణం బాధాకరం

**గీత పనివరాల సంఘం జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి గౌడ్**

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 27(క్రైమ్ మిర్రర్):** గీతా పనివారాల సంఘం మండల నాయకులు సుర్వి శంకరయ్య మరణం బాధాకరమని గీత పనివారాల సంఘం జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని చిమిర్యాల గ్రామానికి చెందిన సుర్వి శంకరయ్య అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాన్ని గీత పనివారాల సంఘం నాయకులు పరామర్శించి ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన గీత కార్మిక సంఘానికి సొసైటీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మొగుదాల సత్తయ్య గౌడ్, సుర్వి ముత్యాలు, సుర్వి రాములు, మొగుదాల యాదయ్య,కొండ సత్తయ్య,లక్ష్మయ్య, మొగుదల నరేష్ తదితరులు పాల్గొన్నారు



## చనిపోయిన కుటుంబాలకు న్యాయం చేయాలని నార్కట్ పల్లి చౌరస్తాలో ధర్నా



**అఖిలపక్షం ఆధ్వర్యంలో**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** నార్కట్ పల్లి గురువారం రాత్రి నార్కట్ పల్లి నల్గొండ చౌరస్తా వద్ద అసంపూర్తిగా ఉన్న రోడ్డు నుండి లారీ అతివేగంతోటి వచ్చి షాపుల పైకి దూసుకెళ్లింది.ఈ ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు న్యాయం చేయాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాకు కూర్చున్నారు రోడ్డు మీద ఉన్న నాయకులను పోలీసులు లేపడంతో తోపులాట జరిగింది. అఖిల పక్షంనాయకులు మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా రోడ్డు వెడల్పు పనులుఆగిపోవడంతో వరుస సంఘటనలు జరిగీ మృతి చెందుతున్న,ఈ ప్రభుత్వానికి ఏమాత్రం పట్టింపు లేదు రోడ్లు భవనాల శాఖ మంత్రి సొంత మండలలో రోడ్లు సరిగా లేక ఘటనలు జరగడం సిగ్గుచేటు ఈ ప్రభుత్వానికి కనీసం ఎమ్మెల్యే అయినా చొరవ చూపకపోవడం దుర్మార్గం మృతుల దగ్గరికి ప్రభుత్వ నుండి ఏ ఒక్కరు వచ్చిపరామర్శించకపోవడం దుర్మార్గం వెంటనే మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని అలాగే నార్కట్పల్లిలో అసంపూర్తిగా ఉన్నటువంటి రోడ్డును వెంటనే పూర్తిచేసి గ్రామాలకు కనెక్టివిటీ ఉన్న రోడ్లను వెంటనే అభివృద్ధి చేయాలని ఇలాంటి వరుస ఘటనలు మల్ల జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్,బిజెపి మండల అధ్యక్షులు మెడబోయిన శ్రీనివాస్ యాదవ్,నోముల నాగరాజు,వడ్డేపల్లి నాగరాజు,ఎడ్ల మహాలింగం, నడింపల్లి శ్రవణ్ కుమార్,నీళ్లకంటి శ్రీకాంత్,మహేందర్,వడ్డగోని రామలింగం, పాలకూర రమేష్, మాదాసు నరేష్, గోదాల వెంకట్ రెడ్డి, గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ సంస్థ పేరిట మ్యూల్ ఖాతాలు....

**బ్యాంకు మేనేజర్ సహా నలుగురి అరెస్ట్.....**

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** నకిలీ వ్యాపార సంస్థల పేర్లతో మ్యూల్ బ్యాంక్ ఖాతాలు తెరిచి సైబర్ మోసాలకు సహకరిస్తున్న ముఠాను సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల్లో జూబ్లీహిల్స్ మర్కంటైల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్కు చెందిన బ్రాంచ్ మేనేజర్, సేల్స్ మేనేజర్ కూడా ఉన్నారు. సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం.. పహాడీ షరీఫ్కు చెందిన జవ్వాద్ ఖాద్రీ రిఫాయి, మహమ్మద్ నౌషాద్ సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో సైబర్ నేరగాళ్లకు బ్యాంక్ ఖాతాలను సమకూర్చేందుకు పథకం పన్నారు. ఇందులో భాగంగా ఒక షట్టర్ను అద్దెకు తీసుకుని, 'స్టార్ అగ్రో ఇండస్ట్రీస్' పేరుతో నకిలీ అద్దె ఒప్పందాలు, తప్పుడు వ్యాపార పత్రాలను సృష్టించారు.

ఈ నకిలీ పత్రాల ఆధారంగా జూబ్లీహిల్స్ మర్కంటైల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సేల్స్ మేనేజర్ పాముల ప్రణవరాజ్, బ్రాంచ్ మేనేజర్ శంకర్ రాథీ సహకారంతో కరెంట్ ఖాతా ప్రారంభించారని తెలిపారు. ఖాతా తెరిచిన వెంటనే దానికి సంబంధించిన ఏటీఎం కార్డు, చెక్ బుక్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వివరాలతో పాటు సిమ్ కార్డును కూడా సైబర్ మోసగాళ్లకు అప్పగించారన్నారు. దర్యాప్తులో భాగంగా అక్టోబర్ 2025లో ఈ ఖాతా ద్వారా సుమారు



రూ. 6.67 లక్షల మేర అక్రమ లావాదేవీలు జరిగినట్లు గుర్తించామన్నారు. నిందితులు పరారీలో ఉండగా, ఫిబ్రవరి 26, 2026న అందిన విశ్వసనీయ సమాచారం మేరకు వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. సైబర్ క్రైమ్స్ పోలీసు విచారణలో.. సదరు బ్యాంకు శాఖలోనే దాదాపు 30కి పైగా మ్యూల్ ఖాతాలు తెరిచినట్లు నిందితులు అంగీకరించారన్నారు.ఈ ముఠా వెనుక ఉన్న ఇతర సభ్యులను, బాధితుల వివరాల కోసం దర్యాప్తు చేస్తామన్నారు. డబ్బు కోసం బ్యాంక్ ఖాతాలు, కేవైసీ పత్రాలను ఇతరులకు ఇవ్వడం తీవ్రమైన నేరమని హెచ్చరించారు. బ్యాంకు సిబ్బంది నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్కు లేదా షఎవతీ-ఎతీఱఎవ.స్త్రశీజ.ఱఅ పోర్టల్లో ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గా డా. కే వి కృష్ణారావు ఎన్నిక



**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ బ్యూరో):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గా డా.కేవి కృష్ణారావు ను ఎన్నికచేస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ ప్రకటించారు.తనికి ఇచ్చిన ఈ పదవి పట్ల డా.కేవి కృష్ణా రావు సంతోషము వ్యక్తం చేస్తూ పదవిని ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షుడు కి ప్రత్యేక ధన్యవాదాలను కృతజ్ఞతల ను తెలిపారు.ముమ్మందు రెట్టింపు ఉత్సాహం తో తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధన కోసం వారి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయించడం కోసం పోరాడుతానని అన్నారు.

# శేరిలింగంపల్లి లో సేవలాల్ భవన నిర్మాణానికి 2.5 లక్షల విరాళం...

### కేటీఆర్ చేతుల మీదుగా చెక్కు అందజేత...

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి ప్రాంత అభివృద్ధి, సామాజిక సంక్షేమం పట్ల కట్టుబాటు చూపిస్తూ బీఆర్ఎస్ యువ నాయకుడు పొట్ట నరేందర్ యాదవ్ సేవలాల్ భవన నిర్మాణానికి రూ. 2,50,000 (రెండు లక్షల యాభై వేల రూపాయలు). విరాళంగా అందించారు. ఈ చెక్కును బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు గ చేతుల మీదుగా సేవలాల్ కమిటీ ప్రతినిధి శ్రీనివాస్ నాయక్ కి ఘనంగా అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ సేవలాల్ కమిటీ తరపున భవన నిర్మాణం కోసం కృషి చేస్తున్న శ్రీనివాస్ నాయక్ ను సేవలను ప్రశంసిస్తూ, సమాజాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. అలాగే యువ నాయకుడు పొట్ట నరేందర్ యాదవ్ సామాజిక బాధ్యతాభావం, సేవా దృక్పథం మరియు నిబద్ధతను అభినందిస్తూ, ఇలాంటి యువతే పార్టీకి మరియు సమాజానికి భవిష్యత్ బలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొబ్బా నవతా రెడ్డి , సేవలాల్ కమిటీ సభ్యులు సుభాష్ నాయక్, గోపాల్ నాయక్, సురేష్ నాయక్, బాష్య నాయక్, రమేష్ నాయక్ లు పాల్గొన్నారు.



అదేవిధంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గా ప్రసాద్ , సంగారెడ్డి తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సమాజ నిర్మాణం అంటే కేవలం మాటలు కాదు, చేతల్లో చూపించాలి అనే సందేశాన్ని ఈ విరాళం ద్వారా పొట్ట నరేందర్ యాదవ్ స్పష్టంగా చాటిచెప్పారు. సేవలాల్ భవనం నిర్మాణం పూర్తయి, సమాజానికి ఒక ఆధ్యాత్మిక మరియు సామాజిక కేంద్రంగా నిలవాలని అందరూ ఆకాంక్షించారు.

# మార్చి 1 న ఖమ్మం లో బీసీ రిజర్వేషన్ సదస్సును విజయవంతం చేయండి

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో ):** ఖమ్మం లో మార్చి 1 న జరగనున్న బిసి సదస్సు పోస్టర్ ఖమ్మం జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 42% బీసీ రిజర్వేషన్ మీద జరుగుతున్నటువంటి కార్యక్రమానికి ప్రొఫెసర్ కోదండరాం హాజరవుతారని బిసి సంఘాలు బిసి మేధావులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిపల్లి రవి అడ్వకేట్స్ నునావత్ రవీందర్ జొన్న




బోయిన గోవిందరావు మల్సూర్ సుధాకర్ పమ్మి రవి ఖమ్మం గర్జన వేల్పుల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి- కెకెసి డిమాండ్

**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ బ్యూరో ):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని అఖిల భారత అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల కాంగ్రెస్ (కేకేసి) ఖమ్మం జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ పటేల్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరుని తొలగించి వీబీజీ -రామ్ జీ అనే పేరును పెట్టడాన్ని మరియు అందులో మార్పులు చేర్పులు చేయడానికి నిరసిస్తూ కేకేసి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ కౌశల్ సమీర్ పిలుపు మేరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (యంజిఎన్ఆర్ఈజిఏ) బచావో సంగ్రామం లో భాగంగా ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామపంచాయతీ గ్రామపంచాయతీలో కేకేసి మండల అధ్యక్షులు కొండ మధు గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికుల వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కెకెసి జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ పటేల్ మాట్లాడుతూ దేశంలోని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పేదప్రజలు వలసలను నివారించడానికి ఆ నాటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ సారధ్యంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామీణ ప్రాంత ప్రజలకు వంద రోజులు పాటు ఉపాధిని వారికి తోడ్పాటు అందించేందుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిందని అట్టి పథకానికి ఈరోజు మోడీ ప్రభుత్వం ఆంక్షలు విధిస్తూ పథకం పేరు విబిజి రాంజీ గా మారుస్తూ కొన్ని సవరణలు తీసుకొచ్చిందని అట్టి సవరణలు అఖిలభారత అసంఘటిత మరియు కార్మికుల ఉద్యోగుల కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు తక్షణమే ఆ పథకాన్ని హడావిడిగా కొనసాగించాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో కెకెసి జిల్లా ఉపాధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, పోలేపల్లి గ్రామ సర్పంచ్ బత్తిని మహేష్, కెకెసి జిల్లా నాయకులు ఎండీ గయాజ్ పాషా, బి సతీష్,మెరుగు వెంకట్ నాయుడు, సిహెచ్ రాజు, బత్తిని వేలాద్రి, కొండం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన వార్డు నంబర్ల శిక్షణ

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండల కేంద్రంలోని రైతు వేదికలో గత 5 రోజుల నుండి నూతనంగా ఎన్నికయిన వార్డు నంబర్లకు శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది..గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఎలా ముందుకు వెళ్లాలి,గ్రామ ప్రజలకు సౌకర్యాలు ఎలా కల్పించాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు.. ట్రైనర్స్ సత్తార్, శంకర్, సైదులు,శివకృష్ణ రెడ్డి,ఎంపిడిఓ యుగంధర్ రెడ్డి, ఎంపీఓ, సూపర్డెంట్, వివిధ



గ్రామాల కార్యదర్శులు, పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనే ప్రధాన లక్ష్యం : సర్పంచ్ రమాదేవి

### 4 వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం



**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనే ప్రధాన లక్ష్యం అని సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ అన్నారు..మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని 4 వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ లు ప్రారంభించారు..4 వ వార్డు సభ్యులు బాలకృష్ణ,సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి,సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను,వార్డు సభ్యులు రంజిత్ లతో కలిసి సర్పంచ్ పూజలు నిర్వహించి ప్రారంభించారు.సర్పంచ్ పాలకూరి రమాదేవి మాట్లాడుతూ గ్రామ అభివృద్దే ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు...కొన్ని సంవత్సరాల నుండి ఉన్న డ్రైనేజీ సమస్య తీరుతుండడంతో కాలని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు..ఎండి అన్వర్, పరమేశ్,కట్ట రాజు,పందుల నరసింహ,దుబ్బ ప్రభాకర్ ,జంగం యశ్వంత్, లు ఉన్నారు..

# ఎడ్యుకోజ్ అకాడమీ పాఠశాలలో సైన్స్ ఫెయిర్..



**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలోని ఎడ్యుకోజ్ అకాడమీ పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను సైన్స్ ఫెయిర్ లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మాంసం దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ వెటర్నరీ విభాగం బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని టీచర్స్ కాలనీ, నంది హిల్స్ ప్రాంతాల్లో వెటర్నరీ అధికారులు మాంసం దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో స్టాంప్ లేని మాంసం, అపరిశుభ్రత, మరియు నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న 14 కిలోల మాంసం స్వాధీనం చేసుకొని ధ్వంసం చేయడం జరిగింది. మరికొన్ని దుకాణాలను గుర్తించి, అపరాధ రుసుము విధించి, కొన్నింటికి హెచ్చరికలు జారీ చేయడం జరిగింది. ప్రజలు అస్వచ్ఛమైన లేదా అనధికార మాంసం విక్రయాన్ని గమనించినట్లయితే సమీప జిహెచ్ఎంసి వెటర్నరీ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.



# అమరుల త్యాగాలు మరువలేనివి



**చౌటుప్పల్.ఫిబ్రవరి 27. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల మండలం, మసీదుగూడెం గ్రామంలో మాజీ ఎంపిపీ మర్రి రామ్ రెడ్డి సతీమణి మర్రి సుజాత మరణం సిపిఎం పార్టీకి తీరని లోటుగా ఉందని, పార్టీని నిర్మించడంలో కాపాడుకోవడంలో, కార్యకర్తలకు సూచనలు, కార్యకర్తలకు ధైర్యం కలిగించడంలో సుజాత పాత్ర కీలకమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్, మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు బొంతల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మసీదుగూడెం గ్రామంలో మర్రి సుజాత సంస్కరణ సభలో వారు పాల్గొని మాట్లాడుతూ...ప్రజా పోరాటాలు నిర్మించడంలో రామన్నపేట, చౌటుప్పల, మునుగోడు ప్రాంతాలలో సిపిఎం పార్టీని పార్టీ నాయకత్వాన్ని కాపాడుకోవడంలో పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు జరిగిన ముందుండి వారికి వెన్నుదన్నుగా ఉన్న నాయకులుగా మర్రి సుజాత ఉన్నారని గుర్తు చేశారు. అదేవిధంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మీద అనేకరకాల భారాలు మోపుతూ పరిపాలన చేస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే 2026 - 2027 వార్షిక బడ్జెట్లో యాదాద్రి భువనగిరి జిల్లాకు అధిక నిధులు కేటాయించి జిల్లాను అభివృద్ధిలో ముందుంచే ప్రయత్నం చేయాలని జిల్లాకు సంబంధించిన మంత్రులు, ఎమ్మెల్యేలు దీనిపై రాష్ట్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని వారు అన్నారు. రానున్న కాలంలో అనేక ప్రజా పోరాటాలు నిర్వహించి ప్రజల తరఫున సిపిఎం నిరంతరం పోరాడుతుందని అమరుల ఆశయాల కోసం ప్రజా పోరాటాల నిర్మిస్తుందని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మర్రి వంశీధర్ రెడ్డి,పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గంగదేవి సైదులు, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గడ్డం వెంకటేష్, కోట రామచంద్రారెడ్డి, అవ్వారి రామేశ్వరి, పార్టీ మండల నాయకులు బండారి నరసింహ, గోశిక స్వామి, చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్,అంతటి అశోక్, ఆదిమూలనందీశ్వర్, బత్తుల దాసు, బత్తుల శ్రీశైలం, జక్కిటి రామ్ రెడ్డి, మన్నే నర్సిరెడ్డి, సురుకంటి వెంకట్ రెడ్డి, తడక నరసింహ, వాకిటి భూపాల్ రెడ్డి,పిశాటి శంకర్ రెడ్డి, మర్రి మల్లికార్జున రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, చీరక అలివేలు,నేరేడు మహేష్ రత్నం, శ్రీకాంత్, బుట్టి కృష్ణ,బోరం నర్సిరెడ్డి, యాట బాలరాజు, ఎల్క రాజు, యాదగిరి,జక్కిడి అంజిరెడ్డి,పర్సి ధర్మారెడ్డి, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, సప్పిడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# విద్యుత్ మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి



**తుర్కయంజాల్, ఫిబ్రవరి 27:** రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ మీటర్ రీడర్లు మార్చి 1 తలపెట్టిన సమ్మె నోటీసును తుర్కయంజాల్ ఏఈ రవీందర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా విద్యుత్ మీటర్ రీడర్ తుర్కయంజాల్ సెక్షన్ అధ్యక్షుడు తెలగమల్ల గణేష్ మాట్లాడుతూ టీజీఎస్పీడీసీఎల్ కంపెనీలో సుమారు 1600 వందల మంది కార్మికులు గత 25 సంవత్సరాలుగా కాంట్రాక్టర్ల ద్వారా ఫీస్ రేట్ పద్ధతిన స్పాట్ బిల్లింగ్ మీటర్ రీడర్లుగా పని చేస్తున్నారన్నారు. ప్రతి నెల 16వ తేదీ వరకు ఉన్న స్పాట్ బిల్లింగ్ ప్రస్తుతం 6 వ తేదీ వరకు కంప్లీట్ చేయాలని తమపై అధికారులు వత్తిడి చేస్తున్నారన్నారు. దీంతో తమ జీతం తగ్గిపోయి, పని భారం పెరుగుతుందన్నారు. అలాగే టీజీఎస్పీడీసీఎల్ కంపెనీలో 16వ తేదీ వరకు స్పాట్ బిల్లింగ్ చేస్తున్నామని, మిగతా 12 రోజులు సెమీ స్కిల్ ఆర్డర్ కాపీ ద్వారా పని కల్పించారన్నారు. దీంతో ఒక స్పాట్ బిల్లింగ్ కార్మికునికి నెలకు 20,000 రూపాయల నుంచి 25,000 వేల రూపాయల జీతం వస్తుందన్నారు. అదే టీజీఎస్పీడీసీఎల్ కంపెనీలో ఒక స్పాట్ బిల్లింగ్ కార్మికునికి రూరల్ ఏరియాలో 4,000 రూపాయలు, టౌన్ ఏరియా లో 8,000 రూపాయలు జీతము వస్తుందని, దీని వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యుత్ మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించి వేతనాలు పెంచాలని, హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా మీటర్ రిడర్స్ సమ్మె చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పవన్, సభ్యులు శివ, రాకేష్, శ్రీకాంత్, ప్రవీణ్, నవీన్, శ్రీధర్, వి. శివ, గణేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీల్లో సూరారం జిల్లా పరిషత్ విద్యార్థినికి అవార్డు

- **సర్టిఫికెట్స్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న ఉల్లాసన**
- **ఆర్టీవో సుందర్లాల్ చేతులమీదుగా ప్రశంసపత్రం**

**క్రైమ్ మిర్రర్ , మహాదేవపూర్ ప్రతినిధి:** జనవరి మాసంలో జరిగిన రోడ్డు భద్రత వారోత్సవాల లో భాగంగా రహవీర్ స్కీమ్ ఆన్ రోడ్ సేఫ్టీ అవర్ రెస్పాన్సిబిలిటీ అనే అంశంపై భూపాలపల్లి జిల్లాలోని 12 మండలాలలో జరిగిన వ్యాసరచన పోటీలలో జెడ్పిహెచ్ఎస్ సూరారం పాఠశాల నుండి ఉల్లాసన అనే విద్యార్థిని మహదేవపూర్ మండలం నుండి విజేతగా నిలిచింది. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ భూపాలపల్లి పాఠశాలలో డిస్టిక్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఎం రాజేందర్ మరియూ ఆర్టీవో సుందర్లాల్ విద్యార్థినికి ప్రశంసపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డిస్టిక్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ విద్యార్థులను అభినందిస్తూ నేటి విద్యార్థులే ఈ సమాజ నిర్మాతలని విద్యార్థుల ద్వారానే సమాజంలో మార్పుకు నాంది పలుకుతుందని విద్యార్థిని విద్యార్థుల ద్వారా సమాజంలో రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగించడం గొప్ప విషయమని అన్నారు.





# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సిద్ధల బీరప్ప

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జిహెచ్ఎంసి 59వ డివిజన్ జిల్లెలగూడ ద్వారకామయి నగర్ కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీ, ఆర్ఎన్ రెడ్డి నగర్ లో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో మంజూరైన 20 లక్షల నిధులతో చేపట్టే సిసి రోడ్డు పనులను మాజీ కార్పొరేటర్ సిద్ధల బీరప్ప మరియు కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ టిపిసి రాజు రంజిత్ రెడ్డి, సెక్రటరీ కరుణాకర్ యాదవ్, నరేష్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ సిద్ధల బీరప్ప మాట్లాడుతూ మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి ప్రోత్సాహంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అందులో భాగంగానే సీసీ రోడ్డు పనులను ప్రారంభోత్సవం చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు గట్టు నరసింహ, అశోక్, రామాచారి, భావన శ్రీధర్ పాల్గొన్నారు. ఈ యొక్క సిసి రోడ్ శాంక్షన్ చేసి పనులు ప్రారంభించినందుకు కాలనీవాసులందరూ ఎమ్మెల్యే సబితా రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఈద్గా స్థలాన్ని శుభ్రం చేయించాలి

**ఆవాజ్ రాష్ట్ర నాయకులు ఎస్. కె.బాబు,ఎస్. కె. నాగుల మీరా**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మం నగరం లోని డిసిసిబి బ్యాంకు సమీపంలో గల మసీదు స్థలంలో పిచ్చి చెట్లు పెరిగి దుర్వాసన వెదజల్లు తుందని, అదేవిధంగా ఆకతాయిలు తాగి పడేసే సీసాలవల్ల ముస్లిం సోదరులు గాయ పడటంతో పాటు,స్థానికంగా లారీల అడ్డా గా అడ్డు నిలుపుతుండటం వల్ల వారికి ఇబ్బందులు కలుగు తున్నాయని,దీనిపై వక్ఫ్ బోర్డు అధికారులు,మున్సిపల్ అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆవాజ్ రాష్ట్ర నాయకులు ఎస్. కె.బాబు,ఎస్.కె.నాగుల మీరా డిమాండ్ చేశారు.ఈ మేరకు వారు ఈద్గా ప్రాంతాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రంజాన్మాసం సందర్భంగా ముస్లిం సోదరులు నగరంతో పాటు ఇతర చుట్టు పక్కల మండలాల నుంచి కూడా ప్రార్థనలు చేసేందుకు వస్తారని తెలిపారు.స్థానికంగా ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల వల్ల ప్రార్థన కు వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని ముస్లింల మనో భావాలు కాపాడాలని కోరారు.లేని ఎడల ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘంరాష్ట్ర కమిటీ సభ్యులు సత్తార్, ఖమ్మం డివిజన్ నాయకులు ఖాసింసాహెబ్, షేక్ నాగుల్ సాహెబ్ త్రీ టౌన్ నాయకులు ఎస్కే లతీఫ్,వన్ టౌన్ నాయకులు ఎస్.కే.సాహెబ్ ,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

